



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 17 ఆగస్టు 2025 పేజీలు 13


## టీబీ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

▸▸ అన్ని జిల్లాల కంటే వికారాబాద్ జిల్లాను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలి : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16):** టిబి వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. శనివారం ట్యూబర్ క్యూలోసిస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో అనంతగిరి హిల్స్ హరిత రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన మూడవ తెలంగాణ ట్యూబర్ క్యూలోసిస్, చెస్ట్ డిసిసెస్ కాన్ఫరెన్స్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టి బి వ్యాధి నివారణ కోసము ప్రతి ఒక్కరు బాద్యత తీసుకోవాలన్నారు. టిబి రాకుండా జాగ్రత్త పడాలని టి బి వ్యాధి నివారణ కోసము చాల రకాల మందులు వచ్చాయన్నారు. వికారాబాద్ కి హవా మరీ జోం కి దవా , రాజకీయ నాయకులు, కవులు, పద్మ శ్రీ అవార్డు పొందిన వారు, రచయితలు అందరిని టి బి నిర్మూలనలో బాగస్వామ్యం చేయాలన్నారు. సబ్ కా వికాస్- సబ్ కా ప్రయాస్,టి బి నిర్మూలనలో అందరు కష్ట పడితేనే అందరు ఆరోగ్యంగా ఉంటారు. రాష్ట్రానికి, దేశానికి అన్ని జిల్లా ల కంటే వికారాబాద్ జిల్లా ను రోల్ మాడల్ గా తీర్చి దిద్దాలని, ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలంగాణా టి బి చెస్ట్ డిసీసేస్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఆదేశించారు. మిగతా 3లో

## మహిళాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

▸▸ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

▸▸ చించల్ పేట్ గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు



**నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16):** మహిళాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం చించల్ పేట్ గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య తో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు గావించారు. మిగతా 3లో

## ప్రతి ఒక్కరు శ్రీకృష్ణుడు చూపిన ధర్మ మార్గంలో నడవాలి : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 16) ప్రతి ఒక్కరు శ్రీకృష్ణుడు చూపిన ధర్మ మార్గంలో నడవాలన్నారు. శనివారం నార్సింగి మున్సి పాలిటీ పరిధిలోని కోకాపేట్ హరే క్రిష్ణ హెరిటేజ్ టవర్ కృష్ణాష్టమి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి , రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మానవాళి ఎదుర్కొంటున్న ఒత్తిడిని తగ్గించుకోవాలంటే శ్రీ కృష్ణుడు చూపిన ధర్మ మార్గంలో నడవాలని సూచించారు. శ్రీకృష్ణుని చల్లని ఆశీస్సులతో దేశం శాంతి మరియు సుభిక్షంగా ఉండాలని. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని భగవంతుని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఓబీసీ కన్వీనర్ లక్ష్మీనారాయణ , మణికొండ వైస్ చైర్మన్ నరేందర్ , కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి , కొమురయ్య , అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,బిజెపి మణికొండ మున్సిపల్ ప్రెసిడెంట్ రవికాంత్, నాగేష్ , వెంకటేష్ , బిక్షపతి యాదవ్ , బీరప్ప, మైపాల్ , మహేష్ యాదవ్, మలింగం గౌడ్, విజయ్ , శివరాజ్ ,మధుసూదన్, మన్మోహన్ రెడ్డి, శేఖర్, రామారావు, నార్సింగి మణికొండ మున్సి పాలిటీల నాయకులు కార్యకర్తలు హరే కృష్ణ హెరిటేజ్ టవర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

▸▸ పంచాయతీరాజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ▸▸ చేవెళ్లలో పలు సంక్షేమాభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16) ః సంక్షేమాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పంచాయతీరాజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మండల పరిధిలోని ముడిమ్యాల-మల్కాపూర్ బీటీ రోడ్డు నిర్మాణంకు రూ. 3కోట్ల35లక్షలు శంకుస్థాపన, మిగతా 2లో

## బిజెపి ప్రభుత్వం ఓటు చోరీ చేయడం సిగ్గుమాలిన చర్య



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి

శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 16) బిజెపి ప్రభుత్వం ఓటు చోరీ చేయడం సిగ్గుమాలిన చర్య అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి అన్నారు. మిగతా 2లో

# బిజెపి ప్రభుత్వం ఓటు చోరీ చేయడం సిగ్గుమాలిన చర్య






**మొదటిపేజీ తరువాయి...** శనివారం రోజున శంకరపల్లి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఓటు చోరీ.... ఘడి చోర్ కి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం దేశంలో ఓటు చోరీ చేస్తూ, ఎలక్షన్ కమిషన్ మద్దతుతో అధికారంలోకి రావడం పిరికిపంద చర్య అని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అధికారమే లక్ష్యంగా ప్రజల ఓట్లను తారుమారు చేస్తూ, చనిపోయిన వాళ్ళను బతికిస్తూ, బతికి ఉన్న వారినీ చంపేస్తూ అధికారంలోకి రావడం సిగ్గు మాలిన చర్య అని అన్నారు.ఓటు చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాడుతున్నారని, వారికి మద్దతుగా ప్రతి ఒక్కరు ఓటు చోరీకి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎలక్షన్ కమిషన్ కూడా మోడీ ప్రభుత్వానికి కొమ్ముకాస్తూ ప్రజలకు వారిపై ఉన్న నమ్మకాన్ని ఒమ్ము చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్, రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ జడ్పీ చైర్పర్సన్ అనితారెడ్డి, పిసిసి వైస్ చైర్మన్ వేణు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారిజాత, జ్ఞానేశ్వర్, కిషన్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, నాయకులు శ్రీనాథ్ గౌడ్, రవీందర్ రెడ్డి, ప్రశాంత్, ప్రశాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట



**మొదటిపేజీ తరువాయి...** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని రూ. 1కోటి 30లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా పంచాయతీరాజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ....ప్రజల అవసరాలను గుర్తిస్తూ వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు ఇస్తున్నామన్నారు. ముఖ్యంగా ఉద్యోగాల కల్పన, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రేషన్ కార్డులు, సన్నబియ్యం, సీసీ రోడ్లు, పంచాయతీ భవనాలు, పీఆర్ రోడ్ల నిర్మాణాలు చేపడుతూ రాష్ట్రటో జోడెద్దుల పాలన చేస్తున్నామన్నారు. అదేవిధంగా అభివృద్ధి కోసం అంటు నాడు ఎమ్మెల్యే కాలె యాదన్న పార్టీ విడిచి నాడు బీఆర్ఎస్‌లోకి వెళ్లాడు. కానీ అభివృద్ధి సాధించుకోలేదు. తిరిగి అభివృద్ధియే ధ్యేయంగా పుట్టినిళ్లైనా కాంగ్రెస్‌లోకి రావడం జరిగిందన్నారు. అందరం కలిసి చేవెళ్ల నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. పంచాయతీరాజ్ రోడ్లను త్వరగా పూర్తి చేస్తామని, టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, వర్షాల కారణంగా రోడ్లు వేయడం లేదని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నమాట వాస్తవమేనని తెలిపారు. కాంట్రాక్టర్లకు నిధుల విడుదలలో జాప్యం జరుగుతుందని, అతిత్వరలో ఆర్థిక శాఖ మంత్రితో మాట్లాడి పనులకు నిధులు విడుదల చేయిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర పొల్యూష్యన్ బోర్డు సభ్యులు సత్యనారాయణరెడ్డి, ఆర్డీవో చంద్రకళ, టీపీసీసీ కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి, నియోజకవర్గం సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, ఏఎంసీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనె సరితాప్రతాప్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, పడాల రాములు, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు బండారి శైలజాఆగిరెడ్డి, మధు సూదన్‌గుప్తా, గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, లావణ్యశంకర్, కాసుల రమేష్‌గౌడ్, మోహన్‌రెడ్డి, రాంరెడ్డి, రాంచంద్రయ్యగౌడ్, రాజశేఖర్, కేసారం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, గంగి యాదయ్య, మాజీ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు బల్వంత్‌రెడ్డి, గుత్తి మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శారద విద్యానికేతన్‌లో కృష్ణాష్టమి వేడుకలు

గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 16)నర్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శారదానికేతన్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రీ ప్రైమరీ విద్యార్థులు కృష్ణ రాధా వేషధారణలో అందంగా అలంకరించుకుని బృందావనాన్ని తలపించే విధంగా ఉత్సవాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా ఖ్యాతం అశోక్ యాదవ్ , మాజీ కౌన్సిలర్ ఉషారాణి పాల్గొని విద్యార్థులకు శ్రీకృష్ణుని లీలల గురించి తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గురువు లేని విద్య గుడ్డి విద్య అని విద్యార్థి అన్ని రంగాల్లో ముందు ఉండడానికి గురువుది ముఖ్యపాత్రాన్ని తమ చిన్ననాటి గురువులను గుర్తు చేసుకున్నారు. శ్రీకృష్ణ భగవానుడు ఈ విశ్వానికి జగద్గురువు అని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలు అవలంబిస్తాయి అన్నారు. విద్యార్థులు శ్రీకృష్ణుని వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పేదవారికి సహాయం అందించడంలో ఎంతో సంతృప్తి ఉంటుంది : నిఖిల కన్స్ట్రక్షన్ ఎండి శ్రీనివాసరావు



శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 16) పేద ప్రజలకు సహాయం అందించడం మనసుకు ఎంతో సంతృప్తి కలుగుతుందని నిఖిల కన్స్ట్రక్షన్ ఎండి శ్రీనివాసరావు అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన శుక్రవారం రోజున చందిప్ప గ్రామంలో కూలీలకు ఆయన నూతన దుస్తులను పంపిణీ చేసి, అనంతరం వారికి భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఎంత సంపాదించిన సరే, తోటి వారికి సహాయం చేయడంలో సంతృప్తి ఉంటుందని అన్నారు. పేద ప్రజలకు సహాయం చేయడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. నిఖిల కన్స్ట్రక్షన్స్ మరియు వివాంటా గ్రీన్ మెడోస్ ఆధ్వర్యంలో ఎల్లప్పుడూ పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ రావు, నిఖిల కన్స్ట్రక్షన్స్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులకు నిధులు కేటాయించండి

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రికి వినతి పత్రం**



మొయినాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 16 ) గత పది సంవత్సరాల నుండి హైదరాబాద్ బీజాపూర్ రహదారి నుండి తోల్కట్ట హెత్ బార్ పల్లి నక్కలపల్లి వరకు సుమారు 7 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు గుంతల మయమై మూడు గ్రామాల ప్రజలు నరకయాత్ర పడుతున్నారని సర్వత్ర ప్రమాదాల బారిన పడుతున్నారని బీటీ రోడ్డు వేసేందుకు నిధులు కేటాయించాలని శనివారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అలియాస్ ధనసరి అనసూయ మొయినాబాద్ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి చేవెళ్ల శాసనసభ్యుడు కాలే యాదయ్య గ్రంథాలయ సమస్త చైర్మన్ రెడ్డి లు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా డిపిసి సభ్యులు షాబాద్ దర్శన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి మూడు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్డు గుంతల మయం కావడంతో నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అధికారులకు వినతి పత్రాలు అందించిన ఎవరూ పట్టించుకోలేదని అన్నారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మూడు గ్రామాల కు వెళ్లే రహదారికి విముక్తి కల్పించాలని కాంగ్రెస్ నాయకులతో కలిసి మంత్రికి వివరించినట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పట్నం రామ్ రెడ్డి బొక్క వెంకట్ రెడ్డి వైస్ చైర్మన్ జంగయ్య మహేందర్ ముదిరాజ్ రాజు గౌడ్ తదితరులు ఉన్నారు

## లార్డ్స్ స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 16):బడంగ్ పేట్ లోని లార్డ్స్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులందరు శ్రీకృష్ణుడి మరియు గోపికల వేషధారణతో వచ్చి ప్రాంగణమంతా పండగ వాతావరణం సృష్టించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు మరియు పాటలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ముందు తరాలకు చాటి చెప్పడం మన కనీస కర్తవ్యం అని అన్నారు. శ్రీకృష్ణ భగవానుడు భోధించిన శ్రీమద్ భగవద్గీత ను పాటించాలాని, భారతీయ పండుగలను వాటి ప్రాముఖ్యతను, ఆ పండగలను జరుపుకునే విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ రామిడి సంతోష్, బి.శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి రేఖా సాగర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి...

వికారాబాద్ జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం నవాబు పేట్ మండలంలోని చించల్ పేట్ గ్రామంలో 15 లక్షలతో అంగన్వాడి భవనం, 20 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్, 20 లక్షలతో పశు వైద్య ఉపకేంద్ర భవనం, 20 లక్షలతో డ్వాక్రా భవనం, 30లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, 20 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనం, 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనాలను అతిథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పంచాయత్ రా శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడు తూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమం చేపడుతుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఆమె అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, వడ్డీ లేని రుణాలు, క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రభుత్వం దోహదం చేస్తుందన్నారు. మహిళలందరిని సంఘాల్లో చేర్పించాలని, సంఘాల్లో ఉన్నవారికి రుణాలు పొందే అవకాశం ఉంటుందని, ఇప్పటికే మహిళా సంఘాలకు 26 వేల కోట్ల అప్పులు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. 800 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని ఆమె అన్నారు. మహిళా సంఘాల్లో ఉన్న మహిళలు రుణాలు పొంది మరణించినట్లయితే 2 లక్షల లోన్ బీమా చేయించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తున్నాయని ఆమె అన్నారు. 15 సంవత్సరాల వారికి మహిళా సంఘాల్లో సభ్యత్వం కల్పించడం జరుగుతుందని అదేవిధంగా 60 సంవత్సరాలు దాటిన మహిళలకు కూడా సంఘాల్లో చోటు కల్పించడం జరుగుతుందని ఆమె అన్నారు. 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి పేదవాడు సన్న బియ్యంతో భోజ నం చేయాలన్న సదుద్దేశంతో సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా రైతులను సన్న వడ్లు పండించేందుకు ప్రోత్సహిస్తూ క్వింటాల్ కు అదనంగా 500 రూపాయల బోనస్ ను కూడా ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఆరోగ్యశ్రీ కింద వైద్యానికి 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందని ఆమె అన్నారు ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... చించలపేట గ్రామంలో పెద్ద మొత్తంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. శాఖ పరమైన ప్రజలకు సేవ చేసేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు అందిపుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమా లను చేపడుతుందని ఆయన అన్నారు. గ్రామాల కనీస అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వ నిధులను కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, డిఆర్డిఎ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిటిడ బ్ల్యుఓ కమలాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి రాజరత్నం, పశుసంవర్ధక శాఖ అధికారి సదానం దం, డిడబ్ల్యుఓ కృష్ణ వేణి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇఇ ఉమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి లు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య


సమావేశంలో పాల్గొన్న గ్రామ మహిళలు, ప్రజలు

## టీబీ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి...



సమావేశంలో మాట్లాడుతన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

అందరికి టి బి లక్షణాల గురించి అవగాహనా కలిపించడం ద్వార త్వరగా టిబి ని నిర్మూలించవచ్చాన్నారు. టిబి ముక్త్ భరత్ కోసం ప్రతి ఒక్కరు బాద్యతగా వ్యవహ రించాలన్నారు. వికారాబాద్ జిల్లాకు స్పీకర్, ఏంపి ఉండటం జిల్లా అదృష్టమన్నా రు. టిబి నిర్మూలనలో జిల్లాను ఆదర్శంగానిలపాలని తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టి బి జిల్లా అధికారులైన డాక్టర్ మల్లికార్జున ( మహబూబ్ నగర్) డాక్టర్ రాజు (జోగులాంబ గద్వాల్) , డాక్టర్ సుమలత (ఆదిలాబాద్) డాక్టర్ పుల్ల రెడ్డి లకు ప్రశంశా పత్రాలు, గోల్డ్ మెడల్ ,మేమొంటో లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వ ర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిషోర్ ఐఎఎస్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, టి బి అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ సుదీర్ ప్రసాద్, దీన దయాళ్ బాగ్ ,డాక్టర్ నరేందర్, బాల చందర్ ,డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న వైద్యులు

# మీ - సేవా కేంద్రాల్లో ఇక నుంచి మరో తొమ్మిది సేవలు అందుబాటులో

**● ఇందులో ఆరు రెవెన్యూ శాఖకు, రెండు అటవీ శాఖకు, ఒకటి మహిళా శిశు సంక్షేమ శాఖకు చెందినవి ● ఇప్పటికే 309 సేవలు అందిస్తున్న మీ సేవా కేంద్రాలు ● సేవలను సద్వినియోగం చేసుకోండి: శ్రావణ్ కుమార్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు, 16):**
ఇక నుంచి మీ సేవల ద్వారా తొమ్మిది రకాల సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకు సంభందించి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే మీ సేవల ద్వారా ప్రజలకు 309 రకాల సేవలు అందుతున్నాయి. తాజాగా మరో 9 రకాల సేవలు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఇందులో,

**9 రకాల కొత్త సేవలు ఇవే :**
తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా అందుబాటులోకి వచ్చిన తొమ్మిది రకాల సేవలు ఇలా ఉన్నాయి. 1. గ్యాప్ సర్టిఫికెట్, 2. నేమ్ చేంజ్ సర్టిఫికెట్, 3. లోకల్ కాండిడేట్ సర్టిఫికెట్, 4. మైనార్టీలకు కులం, ఆదాయం, క్రిమిలేయర్ , నాన్ క్రిమిలేయర్ పత్రాలు జారీకి దరఖాస్తు చేసుకునే అవకాశం, 5. అటవీ శాఖ వన్యప్రాణులతో చంపబడిన వారికి నష్ట పరిహారం కోసం దరఖాస్తు, సామిల్లు టింబర్ డిపో ప్రెస్,రెన్యువల్ కు సంబంధించినవి, డబ్ల్యూసీడీ, చీఫ్ సెక్రటరీ నుంచి సీనియర్ సిటిజన్ మెయింటనెన్స్ , మానిటరింగ్ సిస్టమ్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం తదితర 9 రకాల సేవలు ఇందులో ఉన్నాయి. అలాగే, ఇందులో రెవెన్యూ శాఖకు చెందినవి – 6, అటవీ శాఖ కు చెందినవి – 2, మహిళా శిశు సంక్షేమ శాఖ కు చెందినవి – 1 ఉన్నాయి.

**ఇప్పటికే 309 రకాల సేవలు అందుబాటులో :**
ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవల ద్వారా 309 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయి. ఫామ్ మెకనైజేషన్ నుంచి మొదలుకుని, వివిధ రకాల పెర్మిషన్లు, రిజిస్ట్రేషన్లు, విద్యుత్, వాటర్, ఫీజుల చెల్లింపు, అలాగే, అనేక రకాల సర్టిఫికెట్లు పొందటానికి ప్రజలు మీ సేవా కేంద్రాలను వినియోగించుకుంటున్న విషయం తెలిసిందే.

**శాఖల వారీగా అందిస్తున్న సేవలు ఇలా :**
రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలకు సంభందించిన సేవలను మీ – సేవా కేంద్రాలు ప్రజలకు అందిస్తున్నాయి. ఏయే శాఖలకు చెందిన సేవలను మీ సేవా కేంద్రాలు ఎన్ని అందిస్తున్నాయో వాటి వివరాలు ఇలా ఉన్నాయి. ఇందులో, పశు సంవర్ధక శాఖకు చెందినవి –21 రకాల సేవలు, సివిల్ సప్లయ్ శాఖ కు చెందినవి –11 రకాల సేవలు, ఎడ్యుకేషన్ –4 రకాల, ఎండోమెంట్ –5, జిహెచ్ఎంసి –14, హౌసింగ్ 1, హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్ –4, ఇండస్ట్రీ అండ్ కామర్స్ –8, ఐ.టి.సి –11, లేబర్ –3, లీగల్ మెట్రోలోజీ– 5, మైన్స్ డిపార్ట్మెంట్ కు సంబంధించి –7 సేవలు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కు సంబంధించిన 19 రకాల సేవలను, ఎన్.పి.డి.సి.ఎల్ కు సంబంధించినవి –13 రకాల సేవలు, పోలీస్ శాఖవి –8, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకు సంబంధించిన 9 రకాల సేవలు, రెవెన్యూ శాఖ కు సంబంధించిన 182 రకాల సేవలను, ఆర్.టి.ఏ –3, ఆర్.డి –3, స్కూల్ ఎడ్యుకేషన్‌కు చెందిన–3, ఎస్.ఎస్.ఎల్.ఆర్ –6, టి.వాలెంట్ కు చెందిన –4, ఎస్.పి.డి. సి.ఎల్ కు చెందిన –9 రకాల సేవలను ఇలా మొత్తం 309 రకాల సేవలను మీ –సేవా కేంద్రాలు ప్రజలకు అందిస్తున్నాయి.


శ్రావణ్ కుమార్...మేడ్చల్ జిల్లా ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్

మీ సేవా కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి: శ్రావణ్ కుమార్...మేడ్చల్ జిల్లా ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్
జిల్లాలోని మీ సేవా కేంద్రాల ద్వారా ఇప్పటికే 309 రకాల సేవలు అందిస్తున్నాం. ఇప్పుడు ప్రభుత్వం తాజాగా మరో 9 రకాల సేవలను అందుబాటులోకి తెచ్చింది. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా ఈ– డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రావణ్ కుమార్ సూచించారు.


మీ సేవా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రావణ్ కుమార్

**PUBLIC NOTICE**

The General public is hereby informed that, my client Sri. Begari Srinivas S/o. Began Samel, Rio. H.No.4-63, Beside Church, Madiredd pally Village, Nawabpet Mandal, Vikarabad District, Telangana State, reported that while he was Shifting house at Shankarpally, he lost his cover in which carrying Original Link Document side Regd. Sale Deed No.4585 of 2002, dated 13-12-2002 registered at SRO, Chevella, R. R. District related to his property all that House No.6-55/1C on Open Plot in Survey No.202, admea-suring 100 Sq.Yards., or 83.6 Sq.Mtrs., Situated at Shankarpally Village and Municipality, Shankarpally Mandal, Ranga Redd District (T.S), he had also complained the incident to the P.S. Shankarpally, through his complaint dated 07-08-2025. As a last resort my client is requesting general public that, if any individual / firm/company had found the above documents (original) they are requested to contact and return the same to the undersigned, they will be suitably ress arded if they do so.

**Sd/- MUQTHAR AHAMED,**
B.A., LL.B,
**ADVOCATE,**
H.No.5-3-195/ 1, Shanthi Nagar, Zaheerabad Town, Sangareddy District-502220.
Cell No. 9948035652

# సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే

## సంతోషంలో మున్సిపల్ ప్రజలు





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16): తాను అందరిలా కాదని, పనిచేసే సేవకుడిగా ఎదిగిన నాయకుడని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మున్సిపల్ ప్రజలు కొనియాడుతున్నారు. ఇటీవలే మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో బీరప్పకాలనీ, జిహెచ్‌ఆర్ కాలనీ, కిషన్‌నగర్ రోడ్డులో పర్యటించిన సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ స్థానికులతో కలసి చర్చించాడు. కాలనీలలో ఎంతో కాలంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నాడు. సిసి రోడ్లు, విద్యుత్ సరఫరాకు సంబందించిన అంశాల పట్ల ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తమ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం 9 వ వార్డు పరిధిలో ఉన్న మూడు కాలనీలలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లను ప్రారంభించాడు. అనంతరం ఇందులో బాగంగానే మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో ఎమ్మెల్యే పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ వార్డు పరిధిలో ఉన్న సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూరి బస్వం, శ్రీశైలం గౌడ్, ప్రవీణ్, రజిత, ముబారక్, మాదవులు, రాజు, నీరటి వాసు, ఖదీర్, రవితేజ, ఇసాక్, శ్రీకాంత్,శ్రీనునాయక్, కిరణ్, సుదర్శన్, ప్రదీప్, వెంకన్న బాబు, అశోక్, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నివాసాల మధ్యలో ఎస్‌టిపి ప్లాంట్‌ను ఏర్పాటు చేయవద్దని కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతి



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 16) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేకే నగర్ ఫేస్ 2, బృందావన్ కాలనీ, విగ్నేశ్వర కాలనీ, దత్తాత్రేయ కాలనీ, రంగారెడ్డి నగర్ కాలనీ ల మధ్యలో ఎస్ టి పి ప్లాంటు ను ఏర్పాటు చేయడం వలన తమ ప్రాంతవాసులు ఇబ్బందులకు గురవుతారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ,రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి కి కాలనీవాసులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రికి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంధం గూడ పరిసర కాలనీల మధ్యలో ఎస్టిపి ప్లాంట్లు ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తుందన్నారు. నివాసాల మధ్యలో ఎస్టిపి ప్లాంటును ఏర్పాటు చేయవద్దని స్థానిక ఎమ్మెల్యే ,కలెక్టర్, జలమండలి ఇలా ప్రతి ఒక్కరికి తమ సమస్యను వివరించామని అన్నారు. తాము ఇబ్బందులకు గురవుతున్నామని తెలిసికూడా ఉద్దేశపూర్వకంగా తమ ప్రాంతంలో ఎస్టిపి ప్లాంటు ఏర్పాటు చేస్తున్నారని ఆవేద వ్యక్తం చేశారు .సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిగంధం గూడ పరిసర కాలనీవాసులు ఇచ్చిన వినతి పత్రాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. కాలనీ వాసులు ఆందోళన చెందవద్దని. ఎస్ టి పి ప్లాంటును వేరే చోటుకు మార్చే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేకే నగర్ ఫేస్ 2, విఘ్నేశ్వర కాలనీ,బృందావన్ కాలనీ, దత్తాత్రేయ కాలనీ రంగారెడ్డి నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**-డా.బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తా -అంబేద్కర్ యువజన సంఘం న్యాలట అధ్యక్షులు నర్సింలు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16) ః డా.బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తానని అంబేద్కర్ యువజన సంఘం న్యాలట గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సింలు అన్నారు. మండల పరిధిలోని న్యాలట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా తాళ్లపల్లి నర్సింలు, ఉపాధ్యక్షులుగా అయ్యగల సురేష్, కార్యదర్శిగా తాళ్లపల్లి సంజీవ్,ప్రధాన కార్యదర్శిగా గూడెపు కుమార్, కోశాధికారిగా ఆలూరి సునీల్‌కుమార్, సలహాదారులుగా టి.మల్లేష్, ఏ.గౌతమ్, టి.రాకేష్, ఏ.రాజేష్, జె.కృష్ణ, ఏ.రాజు, ఎం.విజయ్,టి.నరేందర్, పి.కిశోర్, పి.శేఖర్, టి.కుమార్, జి.సందీప్‌కుమార్, అనిల్‌కుమార్, టి.సుదర్శన్, అజయ్‌కుమార్. ఏ.రాజుకుమార్, టి.శ్రీనివాస్, జి.ప్రసాద్, పి.సన్నీ, ఎం.యాదయ్య, టి.రాజు, టి.మల్లయ్య, ఏ.నర్సింలు, జి.రాములు, ఏ. ప్రశాంత్.ఏ.రాజు, ఎం.నర్సింలు, పి.శ్రీనివాస్, ఏ.ప్రశాంత్, ఏ.రాజు,ఎం.నర్సింలు, టి.శ్రీనివాస్, ఏ.రవి, గిరిదర్, ఎం.శేఖర్, ఏ.రాజుకుమార్, పి.రవి, జె.వెంకటేష్,సి.హెచ్.నర్సింలు, సి.హెచ్.శేఖర్, జి.పద్మరావు, సి.హెచ్ సంతోష్, ఏ.కిరణ్, ఏ.శ్రీనివాస్, టి.ప్రభాకర్, ఎం.పద్మరావు, టి.హరి, జి.రాంచరణ్, సిహెచ్.మల్లేష్, రాంచెంద్రయ్య, టి.రమేష్,టి.ఆనంద్‌లను ఎన్నుకున్నారు.ఈసందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.... మహానీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, వారు చూపించిన మార్గాల్లో పయాణించాలన్నారు.

## కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16): ముదిరాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు, హైద్రాబాద్ తొలిమేయర్ కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ 132 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రం శ్రీశైలం జాతీయ రహదారిపై ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పిట్టల పాండు, ముదిరాజ్ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తొలి మేయర్‌గా జర్నలిస్టుగా నగరానికి, సమాజానికి ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా చైతన్యంతో హక్కులు సాధించుకునే అవసరం ఎంతో అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కాకి రాములు,ప్రధాన్ కార్యదర్శి సురేందర్ ముదిరాజ్, మత్స్యశాఖ అధ్యక్షుడు లింగం ముదిరాజ్, ఎడ్ల ఉదయ్ ముదిరాజ్,కృష్ణ, సుదర్శన్,పర్వతాలు, బాబురావు ముదిరాజ్,వెంకటేష్, పిట్టల నర్సింహ,కృష్ణ,నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షుడిగా వెంకటాచారి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 16): సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షుడిగా రావిర్యాలకు చెందిన పులియోజు వెంకటాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ రవిర్యాలలలో సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షని ఎన్నుకున్నారు. ఉపాధ్యాక్షుడిగా లింగం తిరుమలేష్,ప్రధాన కార్యదర్శిగా పాల్వాయి నవీన్ ,సంయుక్త కార్యదర్శిగా ఉప్పునూతల వెంకటేష్,కోశాధికారిగా లింగం వికాస్, సంస్కతిక శాఖ కార్యద ర్శిగా పాల్వాయి సత్యనారాయణ, ఉత్సవ కార్యదర్శిగా తూళ్ల ఉదయ్‌కర్ణ,అర్గనైజింగ్ కార్యదర్శిగా కందిరీగల విజయ్ కుమార్, క్రీడాల కార్యదర్శిగా కాసుల శివకుమార్, వ్యాయమ కార్యదర్శిగా గున్నాల మల్లేష్, మీడియా కన్వీనర్‌గా గున్నాల శ్రీనివాస్,సివిల్ కార్యద ర్శిగా,భవన కార్యదర్శి పోలే మోని వెంకటేష్, బహుమతుల కారద్యదర్శిగా కాసుల అనిల్,లోన్ కార్యదర్శి లింగం రాజుకుమార్, కార్యవర్గ సభ్యులు కర్రె శ్రీకాంత్,ఎరుకల హరిప్రసాద్,అనేమోని అకిల్, లింగం వేణు,ఉప్పునూతల దినేష్‌లను ఎన్నుకున్నారు.

## ఎమ్మెల్యే కృషితో గ్రామాల్లో అభివృద్ధి పనులు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి**



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 16) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కృషితో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని , గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధిక నిధులు కేటాయిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన రూ. 5లక్షలతో నిర్మిస్తున్న మహారాజ్ యవజన సంఘం భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విష్ణువర్దన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గ అభివృద్దే ద్యేయంగా అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్దిలో ముందంజలో ఉంచుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామానికి మరిన్ని నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ది పరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ నాయకులు మార సురేష్, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, పంబాల శివకుమార్, నూకం మల్లేష్, బైకని ఐలయ్య, నూకం జంగయ్య, రాయుడు, చామర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# కన్నుల పండువగా.. కన్నయ్య జన్మదినం...

## రాధిక, గోపాలురల వేషాలతో అలరించిన చిన్నారులు





కుమ్మరి క్రిశాంక్






శ్రీ కృష్ణునిగా అవతార మెత్తిన
కుమ్మరి క్రిశాంక్





















సమన్విత







సహస్రవేద





# మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం

## –చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అనంత్‌రెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16) : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అనంత్‌రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా శనివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....వాజ్‌పేయి భారత ప్రజాస్వామ్యాని మరింత బలపర్చిన దూరదృష్టి గల నాయకుడని, ఆయన దేశభక్తి, కవిత్వం, ప్రసంగాల లోతు ప్రజలకు ఎప్పటికి ప్రేరణ అని కొనియాడారు. దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. అనేక సంస్కరణలతో దేశ అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు కుంచం శ్రీనివాస్, జైశంకర్, పత్తి సత్యనారాయణ, కృష్ణారెడ్డి, ఆశోక్, రాజు, శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, ప్రకాష్,



కరుణాకర్, వెంకటేష్, చాకలి శ్రీనివాస్, రవి, లక్ష్మినారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, జయసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆలయ అభివృద్ధికి మాజీ జెడ్పిటిసి ఆర్థిక సహాయం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16): ఫరూఖ్‌నగ ర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం శనివారం మాజీ జెడ్పిటిసి సాయికృష్ణ తన వంతుగా రు. 1 లక్ష నూట పదకొండు రూపాయలను విరాళంగా అందించారు. ఇందుకు సంబందించిన చెక్‌ను ఆలయ ప్రాంగణంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులుకు అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆద్యాత్మిక భావన కలిగిఉండాలని పురాతన ఆలయాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా రానున్న తరాలకు చారిత్రక ఆనవాళ్లను అందించిన వారవుతామని అన్నారు. ఫరూఖ్‌నగర్‌లోని వెంకటదేశ్వర సామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, కుమార్ గౌడ్, భక్తులు ఒగ్గు కిశోర్, సాయిశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిధారి అవిఘ్నా సభ్యులు రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు



గండిపేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 16)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిగిరిధారి అవిఘ్న లో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు. రక్తదాన శిబిరాల్లో గిరి దారి అవిఘ్నాలో వివాసితులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జయసింహ నికిత మాట్లాడుతూ తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు తమ వంతు బాధ్యతగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదయ్య , ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు వినయ్ రెడ్డి, నరేందర్ బాబు, హరీష్ గౌడ్, నర్సింహారెడ్డి, అశోక్, రమీజ్, నందూ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16): చేవెళ్ల మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. చేవెళ్లలోని ఆయా గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులను తల్లిదండ్రులు గోపిక, కృష్ణ వేషధారణలతో అలంకరించారు. చిన్నారులు చేసిన చిలిపి చేష్టాలను తల్లిదండ్రులు చూసి సంతోషపడ్డారు. బుడి బుడి అడుగులు, చేతిలో ఫ్లూట్‌తో ముద్దుముద్దుగా అల్లరి చేస్తూ నృత్యాలు చేశారు. కృష్ణ, గోపికలు చేస్తున్న నృత్యాలను చూసి వారి తల్లిదండ్రులు సంబరపడ్డారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16) : మండల పరిదిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన దుడ్డు జంగయ్య వృద్ధాప్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. జంగయ్య మృతి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏమిరెడ్డి భగవాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య మృతుని ఇంటికి చేరుకొని (పెస్కడీ) దుడ్డు జంగయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బాఇత కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు తెలిపారు. మృతుని దహన సంస్కారాల కోసం మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏమిరెడ్డి భగవాన్ రెడ్డి 2వేల 500ల రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాహయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య, బాల మైసయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రవికిరణ్ రెడ్డి, మల్లేష్, ఐలయ్య, మహేష్, మల్లయ్య, రామస్వామి, శివరాజ, వెంకటయ్య, రమేష్, శ్రీను, గోపాల్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండలఅధ్యక్షుడు గుజ్జరి రాఘవేందర్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుజ్జరి రాఘవేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తలకొండపల్లి మండల కేంద్రం సమీపంలోని ఎక్స్ రోడ్డు చౌరస్తా వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి, తీరా స్థానిక ఎన్నికల ముందు పార్టీ పరంగా రిజర్వేషన్ ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తామని ఏడాదిన్నర కాలంగా స్థానిక ఎన్నికలను ఆపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు రిజర్వేషన్ కల్పించిన తర్వాత నే ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. బీసీలను మభ్య పెట్టాలని చూడొద్దాని, రిజర్వేషన్ సాధనకు ప్రభుత్వంతో కలిసి పోరాటానికి సిద్ధంగా ఉన్నామని అని తెలిపారు. త్వరలో మండలంలో బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, బీసీ సమాజాన్ని చైతన్యం చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి బీసీలకు రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్మించాలని ఆయన మరోసారి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శులు వట్టేల శ్రీశైలం యాదవ్, గోదా నరసింహ గౌడ్, కోవి సుబ్రమణ్యం, వట్టేల శేఖర్ యాదవ్, రాజమణి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### జైత్వారంలో సంపర్క అభియాన్ కార్యక్రమం



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16): కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కిసాన్‌మోర్చ రాష్ట్ర నాయకులు కృష్ణగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డిలు పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని జైత్వారంలో ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరాలన్నదే బీజేపీ లక్ష్యమని, కేంద్రం బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజాసంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. అన్ని గ్రామాలలో పథకాలపై అవగాన కల్పించే విధంగా ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ కైవసం చేసుకుని కాషాయ జెండా ఎగురవేయాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్, మండల కార్యదర్శి చిలుకల రఘునందన్, చంద్రారెడ్డి, కుమ్మరి నర్సింహ, మధకర్, నవీన్, తాళ్ల నరేందర్, అంజనేయులు, పాండు,రేవంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 16): గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగూడలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహాకారం, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రోత్సాహంతో 9 లక్షల విలువగల 77 ఎల్‌ఈడీ వీది దీపాలు, రెండు ఐమాక్స్ లైట్లు అందించడం జరిగింది.శనివారం నాయకులు ప్రారంభిస్తూ... రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ముందుకెళ్తుందని తెలిపారు. లైట్స్ అందించడం ద్వారా హర్షం వ్యక్తం చేస్తూ, మంత్రి శ్రీధర్ బాబు, కెఎల్‌ఆర్‌లు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సౌడపు శేఖర్ గౌడ్, ఎండి ఖదీర్, బొక్క హనుమంత్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, కుమ్మరి కృష్ణయ్య, శంకర్ గౌడ్, కుమ్మరి అంజయ్య, బొక్క దామోదర్‌రెడ్డి, బొక్క రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆమన్‌గల్ బంద్‌ను విజయవంతం చేద్దాం

### టిఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిలుపు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16): మార్వాడీ వ్యాపారస్థులకు వ్యతిరేఖంగా ఆమన్‌గల్ పట్టణంలో ఈ నెల 18న స్థానిక వ్యాపారస్థులు స్వచ్ఛందంగా తలపెట్టిన బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమన్‌గల్ పట్టణంలో స్థానిక వ్యాపారులంతా కలసి ఉద్యమంలా మార్వాడీ వ్యాపారుస్థులు గో బ్యాక్ నినాదంతో ముందుకు పోవడాన్ని ఆయన స్వాగతించారు. ఈ బంద్ కార్యక్రమంలో సబ్బండ వర్గాలకు చెందిన స్థానికులు, నిరుద్యోగులు, కులవృత్తిదారులు అందరూ ఏకమై బంద్‌విజయవంతానికి సహకరించాలని పేర్కోన్నారు. నార్త్ ఇండియానుండి వలస వచ్చి ఇక్కడ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింపజేసుకుని స్థానికులను కూలీలుగా మారుస్తునారని స్థానికులంతా ఈ ఉద్యమంలో పాలుపంచుకోవాలన్నారు.

# పీర్జాదిగూడలో వైభవో పేతంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...

## యువభారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**మేడిపల్లి ,మేజర్ న్యూస్ (ఆగస్టు 16):**
పీర్జాదిగూడ నగర పాలక సంస్థ భవాని నగర్‌లో ఆర్.కె యువభారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఆర్.కె యువ భారతి ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. తొలుత శ్రీ కృష్ణ అలంకరణతో ప్రారంభమైన వేడుకలో గోమాత హారతి, చిన్ని కృష్ణ గోపికల వేష ధారణ, చిత్ర లేఖనం పోటీల నిర్వహణ, భగవద్గీత విశిష్టతపై ప్రసంగాలు. ఉట్టి కొట్టే మహత్తర కార్యక్రమంతో పాటు శ్రీ కృష్ణ జన్మ ఆవశ్యకతపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ వేడుకలో ముఖ్య అతిథులు మాతా అన్నపూర్ణేశ్వరివి మాతా స్వామి దుర్గానంద స్వామి. బీజేపీ రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకంలో ధర్మం గతి తప్పినప్పుడు, అవని, పధర్మం పెచ్చు మీరినప్పుడు భగవానుడు జన్మిస్తాడని. అదే క్రమంలో శ్రీ మహా విష్ణువు ఎనిమిదవ అవతారంగా ద్వాపర యుగంలో శ్రీ కృష్ణ భగవానుడు జన్మ తీసుకుని ధర్మ పరిరక్షణ చేసాడని తెలిపారు. ఆ దేవదేవుడి పసి తనంలోనే లోక కంఠకుడైన కంసుడిని వదించి సర్వ జనుల హితం కలిగించాడని అన్నారు. మహాభారత యుద్ధంలో కౌరవుల పక్షం వహించిన భగవానుడు మహోన్న మహోన్నతమైన భగవద్గీత అందించి జగద్గురువుగా ప్రసిద్ధికెక్కారని వివరించారు. గీతలో ఆయన



**శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు.**

అందించిన సారం అర్థం చేసుకుంటే మానవ సమాజంలో ఎవరికి వారు పాటించాల్సిన విధివిదానాలు,నడవడిక అర్థమవుతాయన్నారు. ఆ భగవానుడు భోదించిన గీతా సారాంశం నేటి సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. భగవద్గీత అధ్యాయాలు ఆకలింపు చేసుకుంటే నేటి తరంలో ఎటువంటి పెడ ధోరణులు. రుగ్మతలు తలెత్తవని, శారీరకంగా, మానసికంగా వ్యక్తి ఉన్నతిని పొందుతాడని అన్నారు. శ్రీ కృష్ణ పరమాత్మ లీలలను నెమరు వేసుకోవడానికి జన్మాష్టమి వేడుకలు జరుపుకుంటారని వారి ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండారు పవన్ రెడ్డి. మనోహర్ రెడ్డి, జైపాల్ రెడ్డి – నీలారపు ఐలయ్య యాదవ్, స్వరూప చంద్రా. సుధాకరాచారి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# పెద్దేముల్‌లో శ్రీ కృష్ణునిగా గోపికలుగా చిన్నారులు


శ్రీ కృష్ణునిగా అవతార మెత్తిన క్రియాంచ్‌రెడ్డి


గోపిలుగా చిన్నారి శ్రీ అన్వి


చిన్నారి గోపిక


కృష్ణునిగా చిన్నారి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 16)ః
పెద్దేముల్ మండలంలోని వివిద గ్రామాలల్లో శనివారం శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.తల్లి తండ్రులు తమ బిడ్డలను శ్రీ కృష్ణునిగా , గోపికలుగా ఆలకరించి ఎంతో మచ్చట పడ్డారు.హిందు హితిహసాలల్లో శ్రీ మహవిష్ణువు ఎనిమదవ ఆవతారగ శ్రీ కృష్ణుని జన్మదినాన్ని జన్మాష్టమి లేదా గోకులాష్టమి అని ఎంతో పవిత్రంగా వేడుకలను నిర్వహిస్తారు.ఈ సందర్భంగా పురష్కరించుకోని చిన్నారులను దైవ స్వరూపులుగా భావించి గోపికలు, శ్రీ కృష్ణుని వేషాదారణ గావించి కానుకలు బహుకరించి సంబరాను చేసుకున్నారు.పట్టు వస్త్రాలు, ఉట్టి కుండ లు, ముత్యాల హారాలు , బంగారు ఆభరణాలు , పిల్లల గ్రొవి, నెమిలీకలు,ఉంగరాలతో చిన్నారుల ఆలంకరణ అందరిని ఆలరించింది.గోపికలు, శ్రీ కృష్ణునిగా చిన్నారులు ఎంతో సందడి చేశారు.భ్యాలం నుండే భారతీయ పండుగలు , సంస్కతి బాలబాలికలకు వారసత్వ సంపదగా అందచేయడం ఎంతో అమూల్యమని విద్యావేత్తలు, పండితులు , సాదుజనులు , భక్త బృందాలు , సనాతన వాదులు కొనియాడారు.చిన్నారులకు ఆశిర్వచనాలు అవదించారు. చిన్నారులకుకుంకుమ, గందం తిలకాలను ముదుల దిద్ది పాదాలకు పసుపు పూసి తల్లి తండ్రులు ఎంతో ముచ్చట పడ్డారు.శ్రీకృష్ణ భక్తీ గీతాలకు చిన్నారులు చేసిన నృత్యాలు అందరికి ఆలరించాయి.

# వికలాంగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ


**వికలాంగుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ.**

పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 16). ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పరిగి పట్టణ కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... సెప్టెంబర్ 3వ తేదీన జరిగే మహాగర్జనను విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను వికలాంగులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తడి తెచ్చి వికలాంగుల హక్కులను సాధించుకొందామని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 3వ తేదీన జరిగే మహాగర్జనను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ వికలాంగుల సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, చేయూత పింఛన్ దారులు, ఒంటరి మహిళా దారులు, వితంతువులు, వృద్ధప్య పింఛన్ దారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘట్ కేసర్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు


**శ్రీకృష్ణుడు వేశాధారణలో బాహు ఋషి, ఆగస్థ్య ఋషి తదితరులు**

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (ఆగస్టు, 16):** దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కొరకై శ్రీ మహా విష్ణువు భూ లోకంలో అవతరించి ధర్మ పాలన అందించిన శ్రీకృష్ణుడు జన్మించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘట్ కేసర్ పట్టణంతో పాటు పలు గ్రామాలలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఘట్ కేసర్ పట్టణంతో పాటు ఎన్‌ఎఫ్‌సీ నగర్, అవుషాపూర్, అంకుషాపూర్, ఎదులాబాద్, మాదారం, మర్రిపల్లి గూడా, ఘనపూర్ గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బాలబాలికలు శ్రీకృష్ణుడు, గోపికల అలంకరణలతో సందడి చేశారు. బాలబాలికలు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణ తో కోలాటాలు ఆడి ఉట్టి కొట్టడాలను చేసి అందరిని అలరించారు. బాలబాలికలు అచ్చం శ్రీకృష్ణుడు గోపికల మాదిరిగా తయారు కావడంతో తల్లిదండ్రులు సంబుర పడ్డారు. ఉట్టి కొట్టడంలో శ్రీకృష్ణుడు గోపికలు ఉత్సాహకతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అత్యున్నత ప్రదర్శన చేసిన బాలబాలికలకు ప్రజలు అభినందనలు తెలిపారు. కృష్ణాష్టమి సందర్భంగా పలు ఆలయాలలో భక్తులు మహిళలు ప్రత్యేక పూజలు జరిపారు.

### శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా

## చిన్నారి కశ్వీ గోపిక వేషధారణ...





**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 16) :**శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సాకేత్ నగర్ లో నివాసం ఉండే సి.సతీష్ కుమార్ తన మనమరాలు చిన్నారి కశ్వీ ని గోపిక వేషధారణలో కుటుంబ సభ్యులు తాతయ్య సి.సతీష్ కుమార్ నాయనమ్మ సి.రంజన కొడుకు సి.సందీప్ కుమార్, కోడలు సి.నిఖిత మరియు తన చిన్న కుమారుడు సి.విజయ్ కుమార్ చిన్నారి కశ్వీ ని శనివారం అందంగా అలంకరించి శ్రోతలకు, దృశ్యకారులకు కనువిందుగా చేశారు.కశ్వీ ని అంగ రంగ వైభవంగా అలంకరించి కుటుంబ సభ్యులందరూ ఆనంద పరవశులయ్యారు.చిన్నారి కశ్వీ ని చూడముచ్చటగా కనువిందు చేశారు.చిన్నారి కశ్వీ ని చూసి తాతయ్య, నాయనమ్మ, కుమారుడు, కోడలు, చిన్న కుమారుడు, కుటుంబ సభ్యులు అందరూ అపురూపంగా చూసుకొని ఆనంద పరవశులయ్యారు. చుట్టుపక్కల ఇండ్లవారు చిన్నారి కశ్వీ ని చూసి పరవశించి శుభాశీస్సులు అందజేశారు.తాతయ్య, సి.సతీష్ కుమార్, నాయనమ్మ సి.రంజన, తన మనవరాలికి దిన దిన ప్రవర్ధమానమై శోభాయమానమై వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందజేశారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు....




**గోపిక, కృష్ణుడి వేషాధారణలో చిన్నారులు.**

**తాండూరు రూరల్,మేజర్ న్యూస్ (ఆగస్ట్ 16) :** తాండూరు మండలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి నీ పురస్కరించుకుని పట్టణంలో చిన్న పిల్లలకు కృష్ణుడి వేషధారణ వేసి వేడుకలు జరుపుకున్నారు. మరి కొందరు ఇళ్లలో కృష్ణుడి పూజలు నిర్వహించారు.

# ఉత్తమ అధికారిగా పీర్జాదిగూడ నగర కమిషనర్ త్రిలేశ్వరావు ఎంపిక

**● పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ కి ఉత్తమ అవార్డు ● మేడ్చెల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత ● కమిషనర్ త్రిలేశ్వర్ రావుకి శుభాకాంక్షల వెల్లువ. ● సమిష్టి కృషి తోనే ఉత్తమ అవార్డు దక్కింది**


మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా ఉత్తమ కమిషనర్ అవార్డును అందుకుంటున్న పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వర్ రావు.

**మేడిపల్లి,మేజర్ న్యూస్ (ఆగస్టు 16):** మేడ్చెల్ జిల్లా కేంద్రంలో జరిగిన 79 వ స్వాతంత్రదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా పీర్జాదిగూడ నగర కమిషనర్ ఉత్తమ అధికారి అవార్డు ను అందుకున్నారు.ఈ సందర్భంగా కమీషనర్ త్రిలేశ్వర్ రావు మాట్లాడుతూ ఉత్తమ అవార్డు పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలు,పరిపాలన, పారిశుద్యం,అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల్లో చూపిన ప్రతిభ కు గాను ఉత్తమ కమిషనర్ అవార్డు లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పిర్జాదిగూడ నగరపాలక సంస్థను సమిష్టి కృషితో మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని, కమిషనర్ త్రిలేశ్వర్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులు, నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# జెండా ఎగరవేయని అంగన్వాడి టీచర్...

**● జాతీయ జెండాను అవమానించిన అంగన్వాడి టీచర్‌పై చర్యలు తీసుకోవాలి.. ● గ్రామస్తుల డిమాండ్.**



పూడూర్, మెజర్ న్యూస్ ( ఆగస్టు 16): ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలోను, గ్రామాలలోని పాఠశాలల్లో 79వ,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.కానీ అంగన్వాడి సెంటర్లో జాతీయ జెండా ఎగరలేదు. పూడూరు మండల పరిధిలోని కంకల్ గ్రామం ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడి భవనం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించలేదని గ్రామస్తులు ఆరోపించారు. జెండా ఎగరవేయకపోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడి టీచర్‌కు జాతీయ జెండా ఎగరవేసేటంత సమయం, తీరిక,ఓపిక లేదా అని యువకులు ప్రశ్నిస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు సమయపాలన పాటించడం లేదని తెలిపారు. గుడ్లు,చిన్నపిల్లల తినుబండారాలు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. శ్రద్ధతో పిల్లలకు చదువు ఆటపాటలు నేర్పించాల్సిన అంగన్వాడి టీచర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.చిన్నపిల్లలకు రోజువారీగా పెట్టే ఫుడ్ ఆక్టివిటీస్ ఏమీ లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. అంగన్వాడి అమ్మలాంటిదని ప్రభుత్వం రాజకీయ నాయకులు మాటల్లో చెప్పుకునేంత నిజం లేదని అన్నారు.అంగన్వాడి సూపర్వైజర్ లు ఉన్నతాధికారులు కలగజేసుకొని జాతీయ జెండాను అవమానించిన అంగన్వాడీ టీచర్ కళావతి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దేశంలో బీజేపీ నియంత పాలన, ప్రజాస్వామ్యంపై దాడి

**యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి యం.కృష్ణంరాజు**


కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, భీమారాజ్, సాయిలు, భాస్కర్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 16): దేశంలో బీజేపీ నియంత పాలన, ప్రజాస్వామ్యంపై దాడిని ఖండిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి యం.కృష్ణంరాజు ఆరోపించారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓటు చోరిపై శనివారం కొడంగల్‌లో కరపత్రాలతో నిరసన తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రధాని మోదీ దేశంలో ప్రజల ఓట్లు కొల్లగొట్టి గద్దెనెక్కారని, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ బెంగళూర్‌లో జరిగిన ర్యాలీలో స్పష్టంగా వివరించారన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో 25 స్థానాల్లో బీజేపీ రిగ్గింగ్‌కు పాల్పడి గెలిచిందని ఆరోపించారు. రాహుల్‌గాంధీ సంధించిన ప్రశ్నలకు నిజాలు ఒప్పుకొని అసలేం జరిగిందో ప్రజలకు వివరించాలన్నారు. ఓటరు జాబితాలో బతికున్న వారిని చనిపోయినట్లు, ఉన్న ఓటర్లను లేనట్లుగా చూపించడం సరైంది కాదన్నారు. బీజేపీ నియంతృత్వ పాలనతో ప్రజాస్వామ్యానికి ముప్పు తెస్తుందన్నారు. ఈ

# భారీ వర్షంతో ఇళ్లలోకి నీరు - ప్రజల ఇబ్బందులు

**తక్షణమే స్పందించిన మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి**


ఈ కార్యక్రమంలో కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డితో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, రామ్‌చందర్, శ్రీనివాస్, నరేష్, శ్రీను,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్,మేజర్ న్యూస్(ఆగస్టు,16):**
మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్ గ్రామం వీకర్ సెక్షన్ కాలనీలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో వర్షపు నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి వెంటనే స్పందించి కాలనీలో పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడే జెసిబి వాహనాన్ని వినియోగించి కాలువను తీయించి నిల్వ ఉన్న వర్షపు నీటిని పెద్ద వాగులోకి తరలించేలా చర్యలు చేపట్టారు. అలాగే మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న మేడ్చల్ బస్ డిపో వద్ద పొంగిపొర్లుతున్న అండర్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి మున్సిపల్ సిబ్బందిని పిలిపించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడంలో, భారీ వర్షాన్ని లెక్కచేయకుండా వర్షంలోనే తన సిబ్బందితో కలిసి వర్షంలో పనిచేసిన కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి తీసుకున్న చొరవను స్థానికులు అభినందించారు.

# ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి

**● పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**


పూజలు చేస్తున్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16) :**
ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మండల పరిధిలోని తంగడపల్లిలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రభుత్వ చీప్‌వీప్ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలన్నారు. ఉత్సవాలు కులమతాలకతీతంగా జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు అనూషసత్తయ్యగౌడ్, రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కృష్ణారెడ్డి, మంగలి యాదగిరి, గ్రామస్తులు, భక్తులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా మణికొండలో కృష్ణాష్టమి వేడుకలు....





మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 16): శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని పలు కాలనీలలో చిన్నారులు చెన్నోజు.ఆరుష్, బి.ఈషాంక్ కృష్ణుడు వేశాధారణలో అందరిని అలరించారు. అనంతరం పూజలు నిర్వహించి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కాలనీ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


బాల కృష్ణుని వేశాధరణలో లోహిత్ గౌడ్


పిల్లనగ్రోవితో చిన్ను

కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 16): శ్రీ కృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని శనివారం కందుకూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు కృష్ణుడు, గోపికల వేషధారణతో ఆకట్టుకున్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఉట్టి కొట్టి వేడుకలను జరుపుకున్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



కొడంగల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16): కొడంగల్ మండల వ్యాప్తంగా శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రి శ్రీకృష్ణుడి డోలారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొడంగల్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉట్లు పగలగొట్టే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలతో ఆకట్టుకున్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

- పెంచిన పింఛన్లను వెంటనే అమలు చేయాలి
- వచ్చే నెల 3న నిర్వహించే మహా గర్జనకు తరలి రండి
- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వెల్లడి

**తాండూరు,మేజర్ న్యూస్(ఆగస్ట్ 16):**
గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనిచో ప్రభుత్వంతో పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం వారికి అండగా ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన వెల్లడించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని గగ్రాణి ఫంక్షన్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన పింఛన్ల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదని ఆయన మండిపడ్డారు. వికలాంగులు, వృద్ధులు, వింతంతువులకు పింఛన్లు పెంచుతాం అని, ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, ఇప్పటికీ ఇరవై నెలలు అవుతున్న అమలు చేయడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏవేవో సాకులు చెప్తూ మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రజా సమస్యల గురించి ప్రతిపక్షాలు కూడా ప్రశ్నించడం లేదని ఆయన అన్నారు.



**సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ.**

పింఛన్ల విషయంలో తాడోపేడో తేల్చుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఇందులో భాగంగానే వచ్చే నెల సెప్టెంబర్ 3వ తేదీన హైదరాబాద్‌లో మహా గర్జన సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన అన్నారు. ప్రభుత్వం మెడలు వంచి తమ సమస్యలను సాధించుకుందాం అని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.ఎమ్మార్పీఎస్ పోరాటంతోనే ఎన్నో సాధించాం అని ఇప్పుడు కూడా అదే బాటలో పోరాటం చేసి సాధించుకుందాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మెట్లి ఆశన్న మాదిగ,ఆనంద్ కుమార్,నర్సింహులు,వికలాంగుల పోరాట సమితి నేతలు:చందు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్నూరుకాపుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి

**తెలంగాణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం రావు**

**మేడిపల్లి, మేజర్ న్యూస్ ఆగస్టు 16:**

మున్నూరుకాపుల అభ్యున్నతికి శక్తివంచన లేకుండ అహర్నిశలు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం రావు అన్నారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శంకర్ నగర్ శనివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు తనవంతు బాధ్యతగా ఎనలేని కృషి చేస్తానని అన్నారు. ప్రధానంగా జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో కుల సంఘాలను పటిష్టపరచాల్సిన



అవసరముందన్నారు. సంఘం అభివృద్ధికి కుల సోదరులు బాధ్యతతో సమిష్టిగా నిలబడి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవచ్చి సంక్షేమ నిధులు అందేవిధంగా పాటుపడాలని దిశానిర్ధేశం చేశారు. భవిష్యత్తులో మున్నూరు కాపులు రాజకీయంగా ఎదిగి చట్ట సభల్లో రాణించాలని దాని కొసం ఐక్యతగా నిలవాలన్నారు. ఆనంతరం సర్దార్ పుట్టం పురుషోత్తంరావును పీర్జాదిగూడ మున్నూరుకాపు సంఘం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మామిండ్ల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోనే శ్రీనివాస్, కర్ర వెంకటేష్. పోతంశెట్టి వెంకటేష్. వేల్పుల శ్రీనివాస్, చిందం మహేష్, నర్సింగ్ రావు. తోట నరేష్, రాష్ట్ర వాణిజ్య సముదాయల అధ్యక్షుడు కోట్ల శంకర్, పీర్జాదిగూడ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు బల్లేపు చంద్రశేఖర్. లక్కకుల సంజీవ. ఆకుల శ్రవణ్, పోతంశెట్టి భరత్, తునికి కోటయ్య, ఆకుల మధుకర్. పాశం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## డబిల్‌పూర్ ఇస్కాన్ దేవాలయంలో జన్మాష్టమి ఉత్సవాలు వైభవంగా..

- భక్తుల సందడి - చిన్నారుల శ్రీ కృష్ణుడి వేషాలు ఆకట్టుకున్నాయి



మేడ్చల్ ,మేజర్ న్యూస్(ఆగస్టు,16): ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్‌పూర్ గ్రామంలోని ఇస్కాన్ దేవాలయంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. హిందూ సాంప్రదాయంలో శ్రీమహావిష్ణువు అవతారాలలో ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణుడు భాద్రపద బహుళ పక్షాష్టమి తిథి, రోహిణి నక్షత్రంలో జన్మించిన రోజు ఈ పండుగగా జరుపుకుంటారని పురాణాలు పేర్కొంటున్నాయి.చుట్టుపక్కల గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామివారికి పూలు, పళ్ళు, పంచభక్ష పరమాన్నాలు సమర్పించి పూజలు నిర్వహించారు. చిన్నారులను బాలకృష్ణ వేషధారణలో అలంకరించి ఆలయంలో విహరింపజేయడంతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.

## వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ నాయకులు....



పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 16). పరిగి పట్టణంలోని శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో శ్రీకృష్ణునికి బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అతి పురాతనమైన టువంటి దేవస్థానం ఇక్కడ ఒకప్పుడు ఎంతో వైభవంగా శ్రీకృష్ణుని జన్మాష్టమి కార్యక్రమాలు, పెళ్లిళ్లు, ఉత్సవాలు,జాతరలు నిర్వహించేవారని, ఎంతో శోభాయమానంగా వీరాజిల్లి నటువంటి దేవాలయం ఈ స్థితికి దిగజా ర్చిన టువంటి దేవాదాయ శాఖకు భారతీయ జనతా పార్టీ ఈ దేవాలయాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ దేవాలయాన్ని పట్టించుకుంటే శ్రీకృష్ణు ని భక్తులకు అప్పగిస్తే తప్పకుండా ఈ గుడిని పునర్ నిర్మాణం చేసి తీరుతామ న్నారు. దేవాదాయ శాఖ ఇప్పటికైనా స్పందించి, ఎమ్మెల్యే వెంటనే చొరవ తీసు కొని ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజే పీ జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బండ లింటి రామచంద్రయ్య , పరిగి పట్టణ అధ్యక్షులు గుండె పల్లి బాలకృష్ణ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ఆంగోత్ మహేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి జి .నాగేష్, ఎస్టి మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, తోప్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎబ్బానూర్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ధారూర్,మేజర్ న్యూస్ (ఆగష్టు 16):**
మండల పరిదిలోని ఎబ్బానూర్ గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ని కృష్ణులతో పాటు గోపికలుగా పిల్లలు సందడి చేశారు.కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు నల్లన్నయ్యలుగా.. యశోధ.. గోపికలుగా అలంకరించారు.శ్రీకృష్ణులు, గోపికల ఆట పాటలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి,సుధాకర్ యాదవ్, రాంచెంద్రయ్య, అనంతయ్య,కృష్ణా రెడ్డి, వంశీకృష్ణ గౌడ్, వెంకటయ్య, రాజు,కిష్టయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్ మున్సిపల్ కేంద్రంలో కృష్ణవేషధారణలో... చిన్నారుల సందడి



**ఆకట్టుకున్న కృష్ణుడు-గోపికలు వేషధారణలో చిన్నారులు**

**షామిర్ పేట,మేజర్ న్యూస్ (ఆగస్టు 16):** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా అలియాబాద్ పురపాలక సంఘం కేంద్రంలో ప్రత్యేకంగా చిన్నారులు కృష్ణవేషధారణలో, గోపిక వేషధారణలో అలరించారు. పూలమాలలు, వెన్నకుండలు, మురళీ ధరించిన బాలకృష్ణులు, ఆకర్షణీయ దుస్తులు ధరించిన చిన్నారి గోపికలు.. ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## ఎస్సై అబ్దుల్ హాఫీజ్‌ను సన్మానించి బీఆర్ఎస్ నాయకులు మీర్ తాహెర్ అలీ....



**పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 16)**
79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం జిల్లాలో వివిధ విభాగాలలో ఉత్తమ సేవలందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమక్షంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు.

జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పరిగి పట్టణానికి చెందిన అబ్దుల్ హాఫీజ్ ఉత్తమ సేవలకు స్పీకర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా పరిగి మున్సిపల్ 14 వార్డు బిఆర్ఎస్ నాయకులు మీర్ తాహేర్ అలీ కలిసి పూలమాలలు వేసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ భాయ్, ముహమ్మద్, అస్తాఫ్ పాల్గొన్నారు.

# మొయినాబాద్ కమిషనర్‌ను వెంటనే తొలగించాలి

- ఆయనపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి
- టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి
- మున్సిపల్ కమిషనర్ పై మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎంకేపల్లి హిమాయత్ నగర్ గ్రామస్తులు
- మున్సిపల్ కమిషనర్ పై విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్





మొయినాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 16) 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణలో మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగుర వేయకుండా ఆదేశాలు జారీచేసిన మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దిన్ ను వెంటనే సస్పెండ్ చేయాలి. లేకుంటే ఆయననే స్వచ్ఛందంగా ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 40 ఏళ్ల నుంచి రాజకీయంలో పనిచేస్తున్నాము కానీ నిన్న జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు. కమిషనర్ నియంత పాలన విడిచి ప్రజల సంక్షేమం వైపు ఉండాలని సూచించారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో 9 వార్డు కార్యాలయాలు ఉన్నాయని వాడు కార్యాలయాల్లో కాకుండా మున్సిపల్ ప్రధాన కార్యాలయంలోని జాతీయ జెండా ఎగరవేయాలని ఆదేశాలు ఇవ్వడం ఎంతవరకు సబబు అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ అధికారిక కార్యక్రమమైన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని వాళ్లు కార్యాలయాల్లో నిర్వహించక పోవడంపై ఆయనపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడిప్పుడే మున్సిపల్ వ్యవస్థ వచ్చిందని తమకు ఎలాంటి ముందు సమాచారం ఇవ్వకుండా మున్సిపల్ పరిధిలోని గ్రామాల్లో ప్రధాన వార్డు కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగరవేసేందుకు అవకాశం ఇవ్వకపోవడం సరైనది కాదన్నారు. ఈ విషయంలో మున్సిపల్ శాఖ అధికారులు స్పందించాలని ఆయనను వెంటనే మున్సిపల్ కమిషనర్ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 9 పంచాయతీలతో ఏర్పడిన మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో నిన్న అనగా శుక్రవారం జాతీయ జెండాను ఎగరవేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ విషయంలో సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరుగుతుందని చెప్పారు. మున్సిపల్ ఏర్పడినప్పటి నుంచి కమిషనర్ మొయిజుద్దిన్ నియంత పాలన సాగిస్తున్నారని సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఎవరు వచ్చినా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా మున్సిపల్ పరిధిలోని ఆయా అవార్డుల్లో వాడు అధికారులు ఎవరూ సమయపాలన పాటించడం లేదని అధికారులు సైతం అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు. ఈ విషయంలో టిఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతమైన మైనా బాద్ మున్సిపల్ వ్యవస్థ పై అంతా అవగాహన లేదని ఈ విషయంలో మున్సిపల్ అధికారులు ముందుగా ప్రజలకు అవగాహన కల్పిస్తే బాగుంటుందని చెప్పారు. ఆయా వార్డుల్లో జాతీయ జెండా ఎగురవేయాల్సిన కమిషనర్ ఇతర ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొని ప్రశాంతంగా ఉన్న మొయినాబాద్ మున్సిపాలిటీ ప్రాంతాల ప్రజలను ఇబ్బందులు పాలు చేయడం సరికాదన్నారు. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని.. వాడిని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మొయినాబాద్ మున్సిపల్ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కొత్త నరసింహారెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహ గౌడ్, మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి, ముదిగొండ శ్రీహరి యాదవ్, ముదిగొండ రవి యాదవ్, ఎంపీటీసీల సంఘం మాజీ అధ్యక్షుడు మోర శ్రీనివాస్, మండల సొసైటీ బ్యాంకు మాజీ చైర్మన్ పార్టీ జగన్మోహన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్, రావుఫ్, రామ్ చందర్, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు అరవింద్ రజక, షాబాద్ ప్రవీణ్ పరమేష్, సంఘం రాజు గౌడ్, దర్గా రాజు, తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ కాజా మొయినుద్దీన్ పై పోలీసులకు ఫిర్యాదు చేసిన మున్సిపల్ గ్రామాల ప్రజలు......

కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డు గ్రామాల్లో మున్సిపల్ కార్యాలయాల వద్ద జెండా ఎగరవేయకుండా జాతీయ జెండాను అవమానించడం అంటే రాజేద్రోహమే అవుతుందని మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్ పై కేసు నమోదు చేయాలని మొయినాబాద్ పోలీసులకు ఎంకేపల్లి హిమైత్ నగర్ గ్రామాల ప్రజలు ఫిర్యాదు చేశారు

కమిషనర్ తీరుపై విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్

పంద్రాగస్టు రోజు జాతీయ జెండా ఎగరవేయకుండా మున్సిపల్ పరిధిలోని వార్డు గ్రామాల్లో జెండాను ఆవిష్కరించకుండా జాతీయ జెండాను అవమానించాడని చిలుకూరు గ్రామ ప్రజలు కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ ను నిలదీసినట్లు పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించి జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ పై విచారణకు ఆదేశించారు కమిషనర్ తీరు గ్రామాల పట్ల జాతీయ జెండా పట్ల సరిగా లేకపోతే అతనిపై చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు విచారణకు అధికారులకు ఆదేశించినట్లు తెలుస్తోంది

# గంజాయి రవాణా చేస్తున్న నలుగురుపై కేసు నమోదు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16) : గంజాయి రవాణా చేస్తున్న నలుగురు పై కేసు నమోదు రిమాండ్‌కు తరల్చినట్లు ఆమనగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి తెలిపారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమనగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం తలకొండపల్లి ఎక్స్ రోడ్ వద్ద తలకొండపల్లి ఎస్సై కె.శేఖర్ పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక స్విఫ్ట్ కారు కడ్తాల్ వైపు నుండి తలకొండపల్లి ఎక్స్ రోడ్ వైపు వస్తుండగా స్విఫ్ట్ కారును పోలీసులు ఆపగా కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు కారు ఆపి పారిపోతుండగా పోలీసులు పట్టుకొని చెక్ చేయగా ఒక పార్సెల్ కవర్ అనుమానాస్పదంగా కనిపించింది. దాంతో పోలీసులు దాన్ని కట్ చేసి చూడగా అందులో నుంచి ఘాటైన వాసన కాగిన గంజాయి బయటపడింది. వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి గంజాయిని, ఒక స్విఫ్ట్ కారును అదేవిధంగా రెండు సెల్ ఫోన్స్‌ను స్వాధీనం చేసుకొని నిందితుల గురించి ఆరాతీయగా తల కొండపల్లి గ్రామానికి చెందిన పద్మ వెంకటేష్, కట్టమళ్ల రఘువరన్‌గా గుర్తించడం జరిగిం దన్నారు. తర్వాత ఈ గంజాయి మీకు ఎక్కడి నుంచి వచ్చిందని ఇద్దరినీ విచారించగా పద్మ వెంకటేష్ స్నేహితులు హైదరాబాద్ ఉప్పల్ ప్రాంతానికి చెందిన జోగు రాజు, పిల్లి ప్రణయ్ అనే వ్యక్తులు గంజాయా సప్లాయ్ చేస్తున్నట్లు తెలుసుకొని నలుగురిని అదుపులోకి తీసుకొని వారి నుండి 287 గ్రాముల గంజాయి, ఒక స్విఫ్ట్ కారు, ఒక స్కూటీ, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నిందితులను శనివారం రిమాండ్‌కు తరలించడం జరిగిందని సిఐ జానకిరామ్ రెడ్డి తెలిపారు. కేసులో నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ కె.శేఖర్, క్రైమ్ కానిస్టేబుల్ బి.జాషువా, కానిస్టేబుల్ శ్రీను, శ్రీనివాస్ ను సీఐ అభినందించారు.




## శ్రీ కృష్ణా జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్ట్ 16):మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో శ్రీ కృష్ణా భగవానునికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ లతోపాటు మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు గాజుల మధు,చిల్లం పల్లి రాజా శేఖర్, బొజ్జ పరమేష్, శ్యాం సుందర్, శివకుమార్ చారి, అనిల్,నికిల్, పాల్గొన్నారు.తదనంతరం పంతులు వెంకటాచారి పుట్టినరోజు సందర్భంగా విచ్చేసిన అతిథులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదం పొందారు.

## మిషన్ భగీరథ నీళ్ళు రాక చేగి రెడ్డి ఘనపూర్ ప్రజలు..

**- పదిరోజుల నుండి చుక్క నీళ్ళు రాలేదని గ్రామస్థుల మొర..**




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:16): మండల పరిధిలోని చేగిరెడ్డి ఘనపూర్ గ్రామానికి గత పది రోజులుగా మిషన్ భగీరథ నీళ్ళు రాలేదని బి ఆర్ ఎస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు నర్సింహులు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో వేసిన బోర్లు పనిచేయటం లేదు అని ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నీ ఎన్ని సార్లు మొరపెట్టుకోగా ఆయన మా పంచాయతీలో నిధులు లేవని చెప్పార నీ ఆయన తెలిపారు. ఎది ఏమైనా సంబంధిత మిషన్ భగీరథ ఏ ఈ, డీ ఈ లు కల్పించుకొని వెంటనే మిషన్ భగీరథ నీళ్ళు వచ్చేట్టు చేయాలని నర్సింహులు కోరారు.

## గోపాలు- గోపాల- గుల్టం పల్లి లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**చిన్నారులతో శ్రీకృష్ణుడు, బలరాముని వేషాధరణలో ఆకట్టుకున్న నృత్యాలు.**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:16): మండల పరిధిలోని గుల్టం పల్లి లో ఘనంగా శనివారం నాడు కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిపారు. గ్రామానికి చెందిన కావాలి యాదయ్య గత 20 సంవత్సరముల నుండి అతని కుటుంబ సభ్యులు ప్రతి ఏట కృష్ణాష్టమి గోకులాష్టమి కి ఎంత కర్చును బారిస్తు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యాదయ్య తెలిపారు. శ్రీకృష్ణ వేశాధరణ గా సంగెం రేవంత్, బలరాముని వేషధారణ అక్షయ్ లు వీరి వేషధారణ గ్రామస్తులను ఎంతో ఆకట్టుకున్నది కావాలి రామాంజన్నేలు తెలిపారు. హిందువు లు జరుపుకునే పండుగల లో మొదటిది కృష్ణాష్టమి లేదా గోకులాష్టమి అని అంటారు. శ్రీ మహావిష్ణువు అవతారము అయిన శ్రీకృష్ణు డి పుట్టిన రోజును పురస్కరించుకుని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. %జ%. చిన్నారులు బలరామ కృష్ణులు వేషధారణలతో కావాలి యాదయ్య ఇంటి నుంచి నేరుగా హనుమాన్ ఆలయం వద్ద వెళ్లి అక్కడ నుండి భారీ బారి కోలాటం, మంగళ వాయిద్యాలతో, చిన్నారులు నృత్యాలతో ఉర్రూతలూగించిన చిన్నారుల ను చూసి గ్రామస్థుల కేరింతలు కొడుతుం

# నాగారంలో శ్రీకృష్ణ జన్మాష్టమి శోభాయాత్ర

**- 125 మంది శ్రీకృష్ణులు, 100 మంది గోపికల ఆకర్షణ**

**కీసర,మేజర్ న్యూస్(ఆగస్టు 16):** శ్రీకృష్ణాష్టమి సందర్భంగా నాగారంలో అంబాడీ బాల గోకులం, సెరినిటీ స్కూల్ ఆధ్వర్యంలో శోభాయాత్రను ఘనంగా శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రను కీసర సీఐ ఆంజనేయులు, పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి, పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత ప్రారంభించారు. ఈ సందర్భంగా 125 మంది చిన్నారులు శ్రీకృష్ణ వేషధారణలో, 100 మంది చిన్నారులు గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ అలరించారు. నాగారం శివాలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర జి.బి.ఆర్. ఫంక్షన్ హాల్ వరకు ఘనంగా కొనసాగింది. వందలాది మంది భక్త జనం పాల్గొన్న ఈ శోభాయాత్రలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాంప్రదాయ మేళతాళాలు, కీర్తనలతో మార్మోగిన ఈ ఊరేగింపులో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, శివాలయం చైర్మన్ మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి, రఘునాథ్ మీనన్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.







శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో చిన్నారులు – నాగారంలో నిర్వహించిన శోభాయాత్రలో ఆకట్టుకున్న దృశ్యం.

# సీపీఐ జిల్లా మహాసభలకు తరలిన నాయకులు



మహాసభలకు తరలి వెళ్తున్న సీపీఐ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 16): సీపీఐ జిల్లా మహాసభలకు నాయకులు తరలి వెళ్లారు. శనివారం తాండూర్ పట్టణంలోని సమద్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన మహాసభలకు కొడంగల్ నుంచి పార్టీ నియోజకవర్గ నాయకుడు జీ.సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల్లో గత కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్ కార్యాచరణతో పాటు నూతన కమిటీ ఏర్పాటుకు చర్చించినట్లు తెలిపారు. జిల్లా మహాసభల్లో తనకు కార్యవర్గ సభ్యుడిగా అవకాశం కల్పించడంతో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మహాసభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ తదితరులు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సావిత్ర, ఆశమ్మ, శైలజ, అంజమ్మ, అనిత, బాబు, శంకర్‌నాయక్, అశోక్, హుసేన్, బాబ్యానాయక్, గోవిందు, లాలయ్య, హన్మంతు, శ్యామప్ప, మల్కప్ప, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఊంజల సేవ, నైవేద్యాలతో వైభవంగా కృష్ణ జన్మాష్టమి

**"విశ్వాసంతో స్వామిని దర్శిస్తే సకల శుభాలు"**

**- చైర్మన్ లక్ష్మీనారాయణ**

**కీసర,మేజర్ న్యూస్(ఆగస్టు 16):** శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి, స్వామివారికి ప్రత్యేక పూజలు, మంగళహారతులు నిర్వహించారు. స్వామి వారికి వెన్న, నెయ్యి, పాలు, పెరుగు, బెల్లం, అటుకులు, శనగపప్పు వంటి సాంప్రదాయ నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ చేశారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో, ధర్మకర్త శ్రీహరి చేతులమీదుగా స్వామివారికి ఊంజల సేవ ప్రత్యేకంగా నిర్వహించారు. వేడుకలకు హాజరైన భక్తులు శ్రీకృష్ణుని భజనలు, కీర్తనలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, "భక్తులు విశ్వాసంతో స్వామివారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయి. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాం" అని తెలిపారు. అలాగే ప్రతి శనివారం ఆలయ చారిటబు



ల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగుతోందని పేర్కొన్నారు.




## కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లేదు : మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16):** చేవెళ్ల నియోజకవర్గం, నవాబుపేట మండలం, చించల్ పేట్ గ్రామంలో పర్యటించిన మంత్రి సీతక్కకి నవాబుపేట్ మండలంలోని ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా వినతి పత్రం అందజేయడానికి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చెయ్యటన్ని ఖండిస్తున్నట్లు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వేచ్ఛ, స్వాతంత్రం మరియు ప్రజాస్వా మ్య విలువలు లేకుండా పోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును చూసి ప్రజాస్వా మ్యావాదులు మరియు ప్రజలు సిగ్గుతో తలదించుకుంటున్నారు. రాష్ట్రంలో రాజ్యాంగం అమలులో లేదు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం మరియు ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటానికి రాష్ట్రంలో కేసీఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు.

## సీఎం సహాయనిధి పేదల భరోసా..

● పరిగి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 16): దోమ మండల పరిధిలోని గుండాల్ గ్రామానికి చెందిన కురువ మొగులయ్య ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 60, వేల రూపాయల చెక్కును గుండాల్ గ్రామానికి చెందిన పరిగి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దోమ దస్తయ్య, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కురువతుప్పల రాములు, యూత్ కాంగ్రెస్ కురువ సంఘం అధ్యక్షులు దాసరిగుట్ట శీను, ఇడిగీ మల్లేశం, మాజీ వార్డు మెంబర్ చెన్నయ్య, మదేపల్లి రాములు, కోళ్ల అప్పప్ప, గుడిసె ఆంజిలయ్య, కురువ బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత..



**పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుధాకర్ రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 16):** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని వికారాబాద్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుధాకర్ రెడ్డి అన్నారు. శ్రావణమాస శనివారం పురస్కరించుకొని కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పామండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మిక భావాలు విరజిల్లే విధంగా ప్రశాంతమైన వాతావరణంలో ఆలయం ఉండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాండు శర్మ, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# మోకిలలో అక్రమంగా మద్యం అమ్మకాలు

-అర్ధరాత్రి 12 దాటిన ఫుడ్ కోర్టులలో మద్యం విక్రయాలు -స్వాతంత్ర దినోత్సవం రోజున కూడా మద్యం అమ్మిన, చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

-ఫిర్యాదులు చేసిన పట్టించుకోని పోలీసు అధికారులు -కేకే ఫుడ్ కోర్టుకు అధికారుల అండదండలు -లక్షలు కట్టి లైసెన్సులు తీసుకున్న బార్ల పరిస్థితి ఏంటి?




శంకరపల్లి మేజర్ న్యూస్(ఆగస్టు 16) శంకర్పల్లి మండలంలోని మోకిలా లో ఫుడ్ కోర్టులలో మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగిస్తున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని శంకరపల్లి లోని రెడ్ లైన్ బార్ యజమాని మహేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొకిలలోని కేకే ఫుడ్ కోర్టులో ప్రతిరోజు లైసెన్స్ లేకుండా అక్రమంగా అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగిస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు. ఎక్సైజ్ పోలీసులు గతంలో కూడా కేకే ఫుడ్ కోర్టుపై కేసులు నమోదు చేశారని, బైండోవర్లు కూడా చేశారని కానీ కేకే ఫుడ్ కోర్టు వారు మాత్రం రోజు అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం రోజు కూడా ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా కేకే ఫుడ్ కోర్ట్ లో మద్యం అమ్మకాలు కొనసాగించిన మోకిలా పోలీసులు, ఎక్సైజ్ అధికారులు వారికి ఏమీ పట్టనట్లు వ్యవహరించారని ఆయన ఆరోపించారు. తాము లక్షలు వెచ్చించి బారు లైసెన్సులు తీసుకొని నడిపిస్తుంటే, ఇలాంటి అనుమతులు లేకుండా రోజు లక్షల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఈ విషయంపై తాను మోకిల పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చినా, వారు పట్టించుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా కేకే ఫుడ్ కోర్టుపై కఠిన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని ఆయన అధికారులు డిమాండ్ చేశారు.



# 320ఏ జిల్లా క్యాబినెట్ సెక్రటరీగా తాళ్ళ అంజయ్య

## అంజయ్యకు వరల్డ్ అప్రిసేషన్ సర్టిఫికెట్



కందుకూరు, మేజర్ న్యూస్ (ఆగస్టు 16): కందుకూరు లయన్స్ క్లబ్ సభ్యులు తాళ్ల అంజయ్య 320ఏ జిల్లా క్యాబినెట్ సెక్రటరీగా నియమితులయ్యారు. నగరంలోని సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్లో 320ఏ జిల్లా టెన్త్ యాన్యువల్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ మాజీ ప్రెసిడెంట్ ఫ్రాంక్ మోర్ హాజరయ్యారు. 320ఏ జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి గత నెల 17న యూఎస్ఏ లో గవర్నర్గా పదవీ బాధ్యతలు చేపట్టడంతో తాళ్ల అంజయ్య 320ఏ జిల్లా క్యాబినెట్ సెక్రటరీగా పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి, ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు లయన్ జె ఫ్రాంక్ మోర్ ల చేతుల మీదుగా అత్యుత్తమైన ప్రస్తుత ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఏపీ సింగ్ జారీ చేయబడిన అప్రిసేషన్ సర్టిఫికెట్ను అంజయ్య కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇట్టి పత్రం మనకు ఎంతో విలువను గౌరవాన్ని తెచ్చిపెట్టాయని ఈ (అవార్డు) సర్టిఫికెట్ తో నాలో మరింత సేవాభావాన్ని పెంపొందించిందన్నారు. ఈ భావనతో లయన్స్ క్లబ్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి కొత్త సభ్యులను లైనిజంలో చేర్పించడం, కొత్త కబ్లను ఏర్పాటు చేయడంలోనూ, యువతను లియో లైన్స్ గా మార్చి దేశానికి ఆవు పట్టుగా తీర్చిదిద్దేటట్లుగా నేను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ పెద్దలు బాబురావు , పి ఐ డి ఆర్ సునీల్ కుమార్, 320 ఏ జిల్లా గవర్నర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి, చీఫ్ అడ్వైజర్ గంగాపురం చెన్నకేశవరెడ్డి ,ఈవెంట్ చైర్మన్ ఎస్ నరేందర్ రెడ్డి , ఈవెంట్ కో చైర్మన్ లు జూలూరి రఘు , రాధాకృష్ణ ,మనోజ్ కుమార్ పురోహిత్, ఫస్ట్ డిస్టిక్ వైస్ గవర్నర్ సురేష్, రెండవ వైస్ గవర్నర్ డాక్టర్ శశికాంత్ , డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ బిఆర్ రామ్ రెడ్డి , నాగర్ కర్నూల్ హాకింగ్ విశ్వప్రసాద్, కె యాదయ్య గౌడ్, సెక్రటరీ హరి దర్శన్ సాలికే, ఈవెంట్ కోశాధికారి ఎన్ వి చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మండలంలో 10వ తరగతిలో ఫస్ట్, సెకండ్, తర్డు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పారితోషికం అందజేత





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:15): కొందుర్గ్ ఉమ్మడి మండలంలో పదవ తరగతి చదివిన 2024,2025 సంవత్సరం లో చదివిన విద్యార్థులు ఒకటి రెండు మూడు, ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పారితోషికం అందజేసినట్లు అజమ్ పటేల్ తెలిపారు. చౌదరి గూడెం మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామంలో నీ సలీమ్ పటేల్ ఫౌన్ దే శన్ జనరల్ సెక్రెటరీ అజమ్ పటేల్ విద్యార్థులకు పారితోషికం అందజేసినట్లు కొందుర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాలు గోపి నాథ్ తెలిపారు. గోపి నాథ్ మాట్లాడుతూ 2024.2025. లో చదివిన విద్యార్థులు ఒకటి రెండు మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థు లు కొందుర్, చౌదరి గూడెం, ఇంద్రా నగర్ పాఠశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అజమ్ పటేల్ పారితోషికం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదరి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా ల ప్రధానోపాధ్యాయులు సునీత, ఇంద్రా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉదయ్ కుమార్, సింగిల్ విండో చేర్మెన్ చిట్టెం దామోదర్ రెడ్డి, షాద్ నగర్ మార్కెట్ చేర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ కావాలి ఆదిలక్ష్మి యాదయ్య, మాజీ ఎం పి పి రాజేష్ పటేల్, మనెయ్య, ప్రభుదాస్, గోపాల్, తుమ్మల పల్లి అంజయ్య, యేజస్ అలీ, రామయ్య గౌడ్, ఆయా ర్యాంకులు సాధించిన విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న ఉచిత కంటి వైద్య శిబిరం

ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 16) : ఈనెల 18న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు,ఆమనగల్లు మండల పరిసర గ్రామాల ప్రజలు కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ పిఆర్ఓ పాషా సూచించారు. కంటి చికిత్స శిబిరానికి వచ్చేవారు గుర్తింపు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు ఎస్సై వెంకటేష్




ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 16) : రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వెంకటేష్ అన్నారు. పట్టణంలోని లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఫెర్టిలిటీ సెంటర్ తరపున డాక్టర్ ఎస్ శారద, పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా ప్రమాదాలుచోటు చేసుకుంటున్న సందర్భంగా రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియంత్రణ కోసం రోడ్డుపై ఏర్పాటుచేసే భారీకేడ్లను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారని ఆయన తెలిపారు. శనివారం నాలుగు బారికేడ్లను స్థానిక పోలీస్ స్టేషన్లో అందజేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు, వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు, వాహనదారులు విధిగా హెల్మెంట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ శారదను, సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ వెంకటేష్ లు అభినందించి, సత్కరించినట్లు వివరించారు.

# గౌడ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 16): పట్టణంలో గౌడ సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ శనివారం, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ లతో కలిసి వినతి పత్రం అందజేసినట్లు కల్వకుర్తి తాలూకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చుక్క అల్లాజీ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పట్టణంలోని కాటమయ్య గుట్టపై శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇచ్చిన హామీ మేరకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు, నాలుగు మండలాలకు కూడలిగా ఉన్న ఆమనగల్లు లో కాటమయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యేను కోరినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఈనెల 18న ఆదివారం నిర్వహించే కాటమయ్య బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తాలూకా గౌడ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గంగా రవీందర్ గౌడ్, తాలూకా కార్యదర్శి దూసకంటి యాదయ్య గౌడ్, ఆమనగల్ మండల గౌడ సంఘం అధ్యక్షులు నిరంజన్ గౌడ్, తాలూకా గోడ సంఘం నాయకులు జగన్ గౌడ్ పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి సేవలు మరువలేనివి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 16) మాజీ దేశ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని మండల బిజెపి అధ్యక్షురాలు లీలావతి బయానంద్ అన్నారు. శనివారం రోజున వాజపేయి వర్ధంతి సందర్భంగా మండలంలోని దొంతన్ పల్లి లో బిజెపి నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి కోసం వాజపేయి ఎంతో కృషి చేశారని అన్నారు. రాజకీయాలలో ఆయన ఒక స్థానం సంపాదించుకున్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు రాములు గౌడ్, జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్, చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు, బిజెపి నాయకులు బండమీది వెంకటయ్య, మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, మున్సిపల్ బిజెపి ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, బాలరాజ్, కుమార్, దాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన బీజేపి నాయకులు అరెస్టు



**నవాబ్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 16)**: నవాబ్‌పేట్ మండలంలో మంత్రులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన బిజెపి నాయకులను పోలీస్‌లు అరెస్టు చేశారు. నవాబుపేట మండలంలో మంత్రుల పర్యటన ఉందని తెలుసుకున్న బిజెపి శ్రేణులు నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి దుస్థితిని చూడాలని విన్నవించేందుకు రోడ్డుపై బైటాయించారు. దీంతో సమాచారం అందుకున్న పోలీస్‌లు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు శ్రీహరి, శివచంద్ మహేందర్ లను ముందస్తు అరెస్టు చేశారు. కొంతమంది జిల్లా నాయకులు శ్రీకాంత్ రెడ్డి జగన్ రమేష్ గాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి కార్యదర్శి మహేందర్, సీనియర్ నాయకులు నరసింహ చారి మల్లేశం, శేఖర్ తదితరులు మంత్రి సీతక్కని అడ్డుకున్నారు. తదనంతరం నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ఎమ్మార్పీఎస్ సభకు తరలి వెళ్లిన సంఘ నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 16):**
పరిగి పట్టణ కేంద్రంలోని వికలాంగులు, వృద్ధులు, వితంతుల పెన్షన్ పెంచాలని, కొత్త పెన్షన్ మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సమావేశానికి కుల్కచర్ల మండల అధ్యక్షుడు కోమ్ము శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో సంఘ నాయకులు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరై వృద్ధులకు, వికలాంగులకు పింఛన్ పెంచాల్సిందిగా డిమాండ్ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దుల్లకాడి మొగులయ్య, సలహాదారులు దగ్గుల సురేష్, సంఘ నాయకులు దొమ్మ వెంకటయ్య, నాగనీ మొగులయ్య, జట్టిగళ్ల నరసయ్య, సాలేటి నరసింహులు, నాగని వెంకటయ్య, దండు ఎల్లయ్య, అనంతయ్య, దొమ్మ గణేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ సభకు తరలి వెళ్తున్న సంఘ నాయకులు

## పరిగిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు....

**పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 16).** పరిగి పట్టణంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించి విద్యార్థులచేత ఉట్టి కొట్టించి వేడుకలు నిర్వహిం చారు. అదే విధంగా శ్రీష్ణాష్టమి పురస్కరించు కుని పట్టణంలో చిన్న పిల్లలకు కృష్ణుడి వేషధారణ వేసి వేడుకలు జరుపుకున్నారు. మరి కొందరు ఇళ్లలో కృష్ణుడి పూజలు నిర్వహించారు.






## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ...



**పరిగి. మేజర్ న్యూస్ (ఆగస్ట్ 16).** పరిగి మండల పరిధిలోని చిగురల్ పల్లి గ్రామంలో బ్రహ్మకుమారి మధు, వికారాబాద్ బ్రహ్మకుమారి ఓం శాంతి భవన్ ఆలంపల్లి రోడ్ సంచాలకులు పరిగి ఆకారపు రాజు ఆధ్వర్యంలో నిరుపేద పిల్లలు కు చదువుకునేందుకు నోటు పుస్తకాల పంపిణీ చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న నిరుపేద విద్యార్థులకు ఒకటవ తరగతి విద్యార్థులకు రెం డు చొప్పున, రెండవ తరగతి చదుతున్న విద్యార్థులకు మూడు నోట్ పుస్తకాలు చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నరసింహ, పరిగి మం డల ధర్మసమాజ్ పార్టీ కన్వీనర్ కృష్ణ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగయ్య, అనంతయ్య,ఎర్రోళ్లబాబు,ఆర్టిస్ట్‌జంగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోపాల కృష్ణ దేవాలయంలో...
## – వైస్ చైర్మన్ నారాయణరెడ్డి పూజలు



పెద్దేముల్ మండల మంబాపూర్ గోపాలకృష్ణ దేవాలయంలో
పూజలు చేస్తున్న వైస్ చైర్మన్ నారాయణరెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 16)**: పెద్దేముల్ మండల మంబాపూర్ శివారులోని గోపాలకృష్ణ దేవాలయంలో శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, గోపాలకృష్ణ దేవాలయ చైర్మన్ ముద్దిన రాములుతో పాటు పలువురు శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ పవిత్ర జన్మాష్టమి పర్వదినం అందరికి ఆనందం , శాంతి, సౌభాగ్యం ,ఆరోగ్యాన్ని అందించాలని, భగవత్ శ్రీ కృష్టిడి ఆశీస్సులతో భక్తులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటూ కోరాడు. వారితో పాటు ఆలయ కమిటి సభ్యులు , భక్తులు, మంబాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైపూస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 16)**: పెద్దేముల్ మండల పరిషత్ మాజీ వైస్ చైర్మన్ , బీఆర్ఎస్ నాయకుడు రుద్రారం గోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల నాయకులు మండలంలోని రుద్రా రం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. పెద్దేముల్‌తో పాటు పలు గ్రామాల నాయకులు శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ పెంద్యాల ప్రవీన్ కుమార్ , మండల కో– ఆక్షన్ మాజీ సభ్యుడు గాజీపూర్ నషీర్ , పెద్దేముల్ గ్రామ పంచాయతి మాజీ వార్డు సభ్యుడు కుమ్మరి సాయిలు, పి. నర్సింహరెడ్డి, నర్సింములు గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



గోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుతున్న అభిమానులు

# కలినరీ ఒలంపిక్స్‌లో
# గోల్డ్ మెడల్ సాధించడమే లక్ష్యం...

### సౌత్ ఇండియా కలినరీ అసోసియేషన్
### ప్రధాన లక్ష్మణ్ సీకా ఉపాధ్యక్షులు సుధాకర్

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : కలినరీ ఒలంపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించడమే లక్ష్యంగా సౌత్ ఇండియా కలినరీ అసోసియేషన్ ప్రధాన లక్ష్మణ్ సీకా ఉపాధ్యక్షులు సుధాకర్ ఎన్ రావు అన్నారు. హైదరాబాద్ కు కలినరీ లో ప్రపంచ స్థాయి గుర్తింపు ఉందని అందుకు తగ్గట్టుగానే నేటి యువ తరాన్ని తయారు చేయాలన్నదే తమ ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈనెల 19 నుంచి 21 వరకు చెన్నైలో అంతర్జాతీయ కలినరీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సోమాజిగూడ లోని ద పార్క్ హెూటల్ లో పెద్ద ఎత్తున వర్క్ షాప్ ను నిర్వహించారు. ఇందులో నగరంలోని ఆయా కళాశాలలకు చెందిన దాదాపు 200 మంది విద్యార్థులు, వివిధ హెూటల్స్ లో కళాశాలలో పనిచేస్తున్న చెఫ్ లు పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ కు ప్రపంచ స్థాయిలో జరిగిన కలినరీ పోటీలో గోల్డ్ మెడల్స్ అందించిన ముగ్గురు ప్రధాన చీఫ్ చే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ పోటీ ఏ విధంగా ఉంటుంది అందులో ఏ ఏ అంశాలు ఉపయోగపడతాయి అనేదానిపై..... వివిధ రకాలైన వంటకాలు, కేక్స్, ఇలా దాదాపు 24 రకాలైన వంటకాలను తయారుచేసి విద్యార్థులకు పాకశాస్త్ర నిపుణులకు నైపుణ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సికా కు సంబంధించిన ప్రధాన ప్రతినిధులు చెఫ్ మాస్టర్స్.... యాదగిరి సీతారాం ప్రసాద్ సంజయ్ కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు చెన్నైలో జరిగే అంతర్జాతీయ కలినరీ పోటీలలో ప్రపంచవ్యాప్తంగా 3 వేల మంది పాకశాస్త్ర నిపుణులు పోటీపడుతున్నట్టు నిర్వాహకులు వివరించారు.

# ఘనంగా నగర తొలి
# మేయర్ కృష్ణస్వామి జయంతి

### కృష్ణస్వామి ముదిరాజ్ సేవలు చిరస్మరణీయం
### : మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం నేతలు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నగర తొలి మేయర్ కృష్ణస్వామి ముదిరాజ్ సేవలు చిరస్మరణీయమని మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం నేతలు పలువురు కొనియాడారు. శనివారం మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కృష్ణస్వామి ముదిరాజ్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముదిరాజు సంఘం భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం నేతలు వీ కే మహేష్ ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్, మల్లయ్య ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, శోభన్ బాబు ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, ఏ.రమేష్ ముదిరాజ్, ఆనంద్ ముదిరాజ్, శివ ముదిరా జ్ తదితరులు హజరై కృష్ణస్వామి ముదిరా జ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ముదిరాజ్ సంఘం నేతలు మాట్లాడుతూ.. కృష్ణస్వామి ముదిరాజ్ జన్మతహా గొప్ప నాయకత్వ లక్ష ణాలు మూర్తీభవించిన మహనీయుడన్నారు. 1917లో హైదరాబాద్ నగర ప్రజలు విషజ్వ రాల బారిన పడినప్పుడు ఆయన నగర వాసులకి ఎనలేని సేవలు చేశారని గుర్తుచేశా రు. నగర తొలి మేయర్ గా హైదరాబాదు రూపు రేఖలను మార్చుడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. నిజాం నిరంకుశ పాలనలోనే బీసీల సంక్షేమానికి, చైతన్యానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కృష్ణస్వామి ముదిరాజ్ సేవలు చిరస్మరణీయమని, ఆయ న ఆశయాల సాధనకు మనమందరం అంకితమై ముందడుగు వేద్దామన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకలో
# పాల్గొన్న బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :
కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు అనంతరం వేడుకలను ప్రారంభించారు.

చిన్నారుల శ్రీకృష్ణ వేషధా రణలో కోలాటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. నిర్వాహకులు యాదవ సంఘం నాయకులు నాగరాజ్ ,తిరుపతి ,మధు ,సత్యం, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివా చౌదరి, కామినేని వాసు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికమ్మల వేషధారణలతో ముస్తాబై ఆనందంగా గడిపారు. ఉట్టి కొట్టి చిన్నారులు సంబరపడ్డారు. మహిళ లు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణుడికి పూజలు చేశారు